
ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 03 మార్చి, 2025 | పేజీలు : 06

## కుటుంబంతో సహా బాధితుల బైఠాయింపు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో బుర్ర సమ్మయ్య అనే వ్యక్తి ఇంటిముందు నోముల శ్రీనివాస్ ఆదివారం భార్య, పిల్లలతో బైఠాయించాడు. బాధితుడు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అత్యవసరమంటే రూ.2.50లక్షలు సమ్మయ్యకు ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమంటే రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. అడిగితే అతనే పోలీసు కేసులు పెడుతున్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తంచేశాడు. తన పిల్లలు చదువుల కోసం ఫీజులు కట్టేందుకు డబ్బులు అవసరం ఉందని చెప్పినా అతను కనికరించడంలేదని వాపోయాడు. గత్యంతరం లేక సమ్మయ్య ఇంటిముందు మందుడబ్బాతో బైఠాయించినట్లు తెలిపాడు. తనవద్ద 1.50లక్షలు తీసుకున్నాడని అదే గ్రామానికి చెందిన మరో బాధితుడు సాయి కృష్ణ చెప్పాడు. బాధితులు ఇంకా ఉన్నట్లు సమాచారం.





# శివనగర్‌లో కోతుల బెడద

10 రోజుల్లో ముగ్గురిపై దాడి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్**

నగరంలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. రోడ్లపై పోతున్న బాటసారులపై కోతులు దాడిచేస్తున్నాయి. మరికొందరిపై కోతులు దాడిచేయగా పరుగెత్తి కిందపడి గాయాల పాలవుతున్నారు. ఆదివారం 34వ డివిజన్ శివనగర్‌లో తన ఇంటి ముందర కోతులు ఉండగా పక్క నుంచి ఇంట్లోకి వెళ్తున్న క్రమంలో ఒక్కసారిగా కోతులు సత్యం పైకి రాగా, భయపడి పరుగెత్తడంతో కిందపడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. రోడ్డుపై వెళ్తున్న సత్యాన్ని కోతులు దాడిచేస్తుండగా గమనించిన కార్పొరేటర్ పిఎ బజ్జురి అంజయ్య స్థానికులతో కలిసి రాళ్లు, కర్రలతో కోతులను భయపెట్టగా అవి పారిపోయాయి. గత 10 రోజుల్లో కోతులు ముగ్గురిపై దాడి చేశాయి. 34వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికురాలు గన్నారపు తేజమ్మ, పోలెపాక రాజులపై కోతులు దాడిచేశాయి. పారిశుద్ధ్య కార్మికురాలు తేజమ్మ కోతుల దాడిలో తీవ్రంగా గాయపడగా స్థానికులు, జవాన్ 108కు ఫోన్‌చేసి ఎంజిఎంకు తరలించారు. పోలెపాక రాజు కోతలు దాడిలో గాయపడ్డారు. కోతులు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై, బాటసారులు చేతి సంచులతో వెళ్తుండగా వారిపై దాడిచేస్తున్నాయని స్థానికులు వెల్లడించారు. కోతులు మూకుమ్మడిగా ఇంట్లోకి చొరబడి నిత్యావసర సరుకులు చిందరవందర చేస్తూ ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తున్నాయి. బజ్జురి అంజయ్య మాట్లాడుతూ.. శివనగర్‌లో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని, ముగ్గురే కాకుండా వేరే ప్రాంతాల్లో కోతుల దాడుల్లో గాయపడుతున్నారని తెలిపారు. తక్షణమే కోతులను బంధించి అటవీ ప్రాంతాలకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి



**ప్రజాపక్ష/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ శ్రీపాదరావు గొప్ప రాజకీయ నాయకుడని మంథని నియోజక వర్గానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అజాత శత్రువు శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా సభను తనదైన శైలిలో నిర్వహించి మచ్చలేని మహా నాయకునిగా వెలుగొందారని అన్నారు.

రాజకియాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. రాజకీయ నాయకునిగా ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చేసిన కృషి గొప్పదని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా శ్రేయస్సే తన జీవితంగా బ్రతుకుతూ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, సీనియర్ నాయకుడు వామన్‌రావు, మాజీ ఎంపిపి రాణీ బాయి, మాజీ మాజీ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, పిఎసిఎస్ సిఇఒ కుమ్మరి రాజబాబు, నాయకులు విలాస్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు కట్కం అశోక్, మహిళా నాయకురాలు పద్మ, తిరుపతి రెడ్డి, నాగరాజు, కోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ మట్టెవాడ 'పోలీస్'

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** శభాష్ మట్టెవాడ పోలీసు అంటూ స్థానిక ప్రజలు, బాధితులు మట్టెవాడ పోలీసులను ప్రశంసించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రకాళి దేవస్థానం పక్కన ఇంట్లో అగ్ని ప్రమాదం జరుగగా సమాచారం అందుకున్న మట్టెవాడ పోలీసు సిబ్బంది, బిసి వన్ అండ్ టూ పెట్రోకార్ సిబ్బంది సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి, కరెంటు సిబ్బందికి సమాచారం ఇచ్చి, త్వరగా కరెంటును కట్‌చేయించి ఫైర్ సిబ్బందితో మమేకమై మంటలను ఆర్పడం జరిగింది. తద్వారా పక్కనే ఉన్న ఇళ్లకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా చిన్న పిల్లలను పక్కకు తీసుకొచ్చి పక్కనే గత భద్రకాళి అన్నదాన సత్రంలో చేర్పించారు.

ఎలాంటి ప్రమాదం జరుగకుండా నివారణ చర్యలు తీసుకొని పైఅధికారుల ఉత్తర్వుల మేరకు పోలీసు సిబ్బంది పనిచేశారు. దీంతో స్థానిక ప్రజలు మట్టెవాడ పోలీసు సిబ్బందిని, ఫైర్ సిబ్బందిని, పెట్రోల్ సిబ్బందిని ప్రశంసించారు. మట్టెవాడ సిఐ గోపి ఉత్తర్వుల మేరకు సిబ్బంది సాయమందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్, హెడ్ కానిస్టేబుల్ అశోక్, వాసుదేవ్, బిసి 1,2 పిసి కల్యాణ్‌కుమార్, పిసి భరత్, వేణుగోపాల్, నరేశ్, పెట్రోలింగ్ సిబ్బంది పిసి శ్రీనివాస్, ఇంటర్సెప్టర్ సిబ్బంది, ఫైర్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.





# యువత శక్తిని నిర్వీర్యపరుస్తున్న పాలకుల విధానాలు

## ఎఐఎఫ్‌డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** దేశాభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్యపరుస్తున్నాయని ఎఐఎఫ్‌డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. ఆదివారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్‌లో ఎఐఎఫ్‌డివై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్ధ ప్రయోజనాల కోసం దేశాన్ని, రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద, ఆర్థిక, విదేశీ, విష సంస్కృతి లాంటి అనేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం, ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్ధాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టంగా కానొస్తుందన్నారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందించడంలేదని, నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం, లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య, యువజన సమస్య పరిష్కరిస్తామని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన మారిందన్నారు. దీనివల్ల యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ,యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి, వినతిపత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర నాయకులు మంద రవి, నీల రవీందర్, మధుసూదన్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రంలోనీ అంబేద్కర్ కాలనీకి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పిరనీ ప్రవీణ్, స్వాతిల వివాహ వేడుకలో ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సరికొండా కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎండి నయీమ్, తౌడిశెట్టి రామారావు, సోమ్లా నాయక్, భద్రునాయక్, చిర్ర మల్లయ్య, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పరిధిలోని భరత్ సౌండ్స్ గోదాం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోగా ఆ కుటుంబాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అదక్షుడు భరత్ చందర్ రెడ్డిలు కలిసి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా గోదాం కాలిపోయిన ఘటనలో సుమారు పది లక్షలు రూపాయలు నష్టం జరిగిందని మెరుగు రవీందర్‌గౌడ్, మెరుగు భరత్ తెలిపారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ విద్యుత్ అధికారులతో మాట్లాడి అతనికి ప్రభుత్వం నుండి ఆర్థికంగా ఆదుకునే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. నష్టపరిహారం ఇప్పించే విధంగా తాను కృషి చేస్తానని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు చిట్టే వెంకన్న, వాంకుడోత్ కొమ్మాలు నాయక్, బిరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, చంటి, స్వామి, ఎండి. రసూల్, అర్రెం వీరస్వామి, సూర శ్రీనువాస్, ఎడ్ల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తనయుడు సూర్య




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా కేంద్రానికి చెందిన సుంకరి రవీందర్ కుమార్తె వివాహానికి ములుగు లీలా గార్డెన్‌లో ములుగు మండలం బరిగలానిపల్లి గ్రామానికి చెందిన కాయిత రమాదేవి జలెందర్ కుమార్తె వివాహానికి ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన నెల్లుట్ల ఐలయ్య కుమారుడు ప్రవీణ్ కుమార్ వివాహానికి ఇంచర్ల ఎంఆర్ ఫం క్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.చాంద్ పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ల భరత్ కుమార్, ఇంచర్ల చైర్మన్ చిక్కుల రాములు, వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, ములుగు మండల పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, కోశాధికారి అన్వేష్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చు పటేల్, బిసి నాయకులు శ్రీను, రమేష్, సుమన్, లక్కీ, సమ్మయ్య పాల్గొన్నారు.

## భద్రకాళీ దేవస్థానం హుండీ లెక్కింపు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మహా నగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానం హుండీలను ఆదివారం లెక్కించారు. ఈ లెక్కింపులో రూ. 66,00,196 వచ్చాయి. వచ్చిన ఆదాయాన్ని యూనియన్ బ్యాంకు కెఎంసి బ్రాంచిలో జమ చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి ప్రసాద్, ఈఒ శేషు భారతి తెలిపారు. ఈ లెక్కింపులో విదేశీ కరన్సీ 186 యూఎస్ డాలర్లు, 200 సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఓమన్ బైసా, 10 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్స్, 1/2 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ బెహరాన్ దినార్, 11 మలేషియా రెంగేట్స్, 15 యూరోజులు, 10 యుఎఇ దిరమ్స్, 1 సౌదీ అరేబియా రియల్, 1 ఖతర్ సెంట్రల్ బ్యాంకు దినార్, 2 సింగపూర్ డాలర్లు, 2000 టాంజానియా కరెన్సీ లభించినట్లు తెలిపారు. హుండీలో మిశ్రమ బంగారం, వెండి హుండీలో వేసినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి 90 మంది సభ్యులు, వెంకటేశ్వర సేవా సమితి వారు 60 మంది సభ్యులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు ప్రతిష్టాత్మక మారథాన్‌లను పూర్తి చేసిన జ్యోతి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జపాన్ దేశ రాజధాని టోక్యోలో జరిగిన 42కిలోమీటర్ల మారథాన్‌లో పాల్గొన్ని విజయవంతంగా వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, బిఆర్‌ఎస్ భూపాలపల్లి పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పూర్తి చేశారు. ప్రపంచంలో ఉన్న 6 ప్రతిష్టాత్మక మారథాన్‌లలో టోక్యో ఒకటి. అయితే ఇప్పటికే చికాగో, బోస్టన్, బెర్లిన్, న్యూయార్క్, లండన్ మారథాన్‌లలో పాల్గొని విజయవంతంగా పూర్తిచేసిన గండ్ర జ్యోతి ఇప్పుడు 6వ చివరి మారథాన్‌లో పాల్గొని ఫినిషర్ మెడల్ సాధించారు. దీంతో పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో బూత్ కమిటీల ఎన్నిక



**ప్రజాపక్షం/రేగొండ :** కొత్తపల్లి గోరి మండలంలోని గ్రామాలలో బూత్ కమిటీల ఎన్నికలను బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్, పత్తి ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు ఆదేశాల మేరకు గ్రామంలో 100 మంది ఓ టర్లకు ఒకరి చొప్పున ఇన్‌చార్జిలను నియమించడం జరుగుతుందని అన్నారు. దామరంచపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మొట్టె కిరణ్, చెన్నాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు డోగుల రవీందర్ ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం పరిచి రాబోయే ఎన్నికలలో సర్పంచి, ఎంపిటిసి వార్డ్ సభ్యుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరుతూ, కార్యకర్తలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరుస్తూ వాళ్ల సమస్యలు తెలుసుకుంటూ, పరిష్కరిస్తూ ముందుకెళ్లాలని కోరడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు గంగదేవిపల్లి విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని గంగదేవిపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మేడిద సాగరిక నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎండి రజాక్ తెలిపారు. సాగరికు 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు కేంద్ర ప్రభుత్వం రూ.12 వేల చొప్పున నాలుగేళ్లు స్కాలర్‌షిప్ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సాగరికను ఉపాధ్యాయులు శ్రీనివాసచార్యులు, స్వరూపరాణి, వెంకటేశ్వర్లు, అనిత, రతన్ సింగ్, మాధురి, కుమారస్వామి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళి, మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి, గ్రామ విద్యా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాబు అభినందించారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** యాభై ఏండ్ల క్రితం చదువుకున్న విద్యార్థులు కలుసుకొని పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు జమ్ముల రంగారెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1975లో 7వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు రంగారెడ్డి మాట్లాడుతూ 50 ఏండ్ల తర్వాత కూడా గుర్తుపెట్టుకొని అందరూ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు . అందరూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేసి రిటైర్ అయిన వారు ఉండటం ఎంతో ఆనందంగా ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఎంఇఒ మాలోతు దేవా, రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగెల్లి సాల్మాన్, పూర్వ విద్యార్థులు తౌటిరెడ్డి రాజిరెడ్డి, శ్రీనివాస్, సుభాష్, ప్రమదా, నీలా వీరలక్ష్మి , మురళి, రవీందర్‌రావు, చేరాలు,పైడి తదితరులు పాల్గొన్నారు .

## పరీక్షా సెంటర్ల దృష్ట్యా 144 సెక్షన్

**ప్రజాపక్షం/నెక్కొండ :** ఈనెల 5 నుండి 25 వరకు జరిగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ, సంవత్సర ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా మండల కేంద్రంలో 144 సెక్షన్ విధించామని సిఐ సన్నాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగే పరీక్షల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 144 సెక్షన్ విధించామని ఎవరూ గుంపులు గుంపులుగా కనిపించకూడదని పరీక్ష సమయాల్లో మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు మొత్తం మూసివేయాలని వారు ఆదేశించారు. విద్యార్థిని, విద్యార్థులు, ఎలాంటి ఆందోళనలో లేకుండా పరీక్షలు వ్రాయాలని వారు అన్నారు.

# నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

### బిఎస్‌పి మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** బర్లగూడెం పంచాయతీ పరిధిలో హైటెక్ సిన్జెండా బహుజన జాతీ కంపెనీ మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను ఆదివారం బహుజన సమాజ్ పార్టీ వెంకటాపురం మండలాధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో బాధిత రైతులను కలిసి పరిశీలించారు. రైతులు వారి బాధలను బిఎస్‌పి మండల కమిటీకి నాయకులకు తెలిపా రు. 15 రోజుల నుండి రైతులు నష్టపోయామని తమ గోడును కలెక్టర్‌కు వివరించిన ఫలితం లేకపోయిందని కనీసం ఏ అధికారి వచ్చి పంటలను చూసి వెళ్ళలేదని ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఒక ఎకరంకు టన్ను దిగుబడి కూడా రాలేదని రైతు పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు. ఈ సందర్భంగా గణేష్ చారి మాట్లాడుతూ రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ ఉన్నారా లేరా అని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి రైతుల గోడు తెలవట్లేదా, రైతుల పక్షాన ప్రతిపక్షం కూడా మాట్లాడట్లేదని వాపోయారు. అధికార ప్రతిపక్షం పూర్తిగా హైటెక్ సిన్జెండా కంపెనీలకు మద్దతిస్తున్నారని రైతులకు మాత్రం బిఎస్‌పి పార్టీ అండగా ఉంటుందని అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఇకనైనా అధికారులు కళ్లు తెరిచి ఎకరానికి రెండు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి రక్షణ పొందే హక్కు ప్రాథమిక హక్కుల్లో ఒక భాగమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోసం చేసిన సింజెంట హైటెక్ మొక్కజొన్న కంపెనీ నుండి రక్షణ కల్పించే బాధ్యత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలదేనని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం నష్టపోయిన మొక్కజొన్న రైతుల దగ్గర ప్రామిసరి నోట్ మీద సంతకం చేయించుకుంటున్నారని, ఈ కంపెనీలను తన్ని తరిమేనే రోజులు దగ్గరపడిందని హెచ్చరించారు. వందమందికి పైగా రైతులు ఒక పంచాయతీలో నష్టపోయారని మండలంలో చూస్తే ఇంకా ఎంత మంది నష్టపోయి ఉంటారోనని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కోట్లు కొల్లగొడుతున్న కంపెనీలకు మద్దతిస్తున్న అధికార ప్రతిపక్షానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి ప్రధాన కార్యదర్శి బొల్లి సతీష్, బిఎస్‌పి మండల నాయకులు వేల్పుల బాబురావు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ జయంతి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ఆదివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో దుద్దిల్ల శ్రీపాద రావు మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. మాజీ స్పీకర్ శ్రీపతిరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ ఏ.ఓ. రాజ్ కుమార్, ఈ కార్యక్రమములో కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన మాజీ ఎంపిపి

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో పాపాని శ్రీనువాస్ అనూషల నూతన వస్త్ర దుకాణాన్ని గూడూరు మాజీ ఎంపిపి సర్పంచ్ నూనవత్ రమేష్ నాయక్ ఆదివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ మండల మువ నాయకు లు మెరుగు మధు గౌడ్ ధారావత్ రమేష్ బండారి యుగేందర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తూనికల కొలతల శాఖ విస్తృత తనిఖీలు

**ప్రజాపక్షం/హనుమకొండ :** తూనికల కొలతల శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రజల నుండి వస్తున్న పిర్యాదులతో ఆదివారం రోజున హన్మకొండ జిల్లా కుమార్ పెల్లి మార్కెట్ లోని చికెన్ సెంటర్లు, మటన్ సెంటర్లు, హన్మకొండ కూడలిలో చేపల అమ్మకందారుల కంటాలను తనికి చేయగా పలు కంటాలలో తూకంలో తేడాలు రావడంతో ఆ దుకాణం దారుల నుండి కంపౌండింగ్ ఫీజు వసూలు చేయడం జరిగింది. అదేవిధంగా వారిపై 30 కేసులు నమోదు చేసిన హన్మకొండ జిల్లా లీగల్ మెట్రాలోజ్ ఆఫీసర్ శ్రీలత తెలిపారు. చేపల అమ్మకం ఇతర దుకాణం దారుల తూకంలో మోసాలకు పలుపడుతే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎల్ఎంఓ శ్రీలత తెలిపారు. దుకాణ యజమానుదారులు ట్రూ కాలర్ లో మోసాలు చేసినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం పెంపొందుతుంది

### సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** సైక్లింగ్‌తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని సైక్లింగ్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. కాగా, ఈ పోటీలకు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుబాదం ప్రవీణ్ ముఖ్యతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదం ప్రవీణ్ మాట్లాడారు. హైదరాబాద్ లో సైక్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఆదివారం ములుగులో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 50 మంది క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొన్నారని, అందులో రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరైనా ములుగు జిల్లా కు అవార్డు తీసుకొస్తే వారికి తన సొంత డబ్బులతో సైక్లిం గ్ పోటీలో పాల్గొనే సైకిల్ బహుమతి గా ఇస్తానని బాదం ప్రవీణ్ అన్నారు. ఈ అవకాశంను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ పోరిక అసిలాల్, కే లో ఇండియా సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, డిస్టిక్ అసోసియేషన్ మెంబర్ మోహన్ లాల్, సిహెచ్ ఆనంద్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో..

## యువజన కాంగ్రెస్‌దే కీలకపాత్ర



**ప్రజాపక్షం/టేకుమట్ల:** యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకులోకి రావడానికి క్రియాశీలక పాత్ర పోషించి పునాదిగా నిలిచిందని బండ శ్రీకాంత్ అన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అనిల్ ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీపాద రావు మాజీ స్పీకర్ జయంతి వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ పాణి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాను న్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి భూపాలపల్లి నియోజక వర్గంలో గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తామని తెలియజేసారు. అదే విధంగా నిరుద్యోగులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా విస్మరిస్తే ప్రజాప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే 50 వేలు పైచిలుకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఒక జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగుల పక్షాన నిలిచిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం యువకులంతా యువజన కాంగ్రెస్ జెండా కింద పనిచేసి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా బండ శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కోశాధికారి శాస్త్రుల కిరణ్, జిల్లా నాయకులు కత్తి సంపత్ తోట గట్టయ్య, కోరే చందు, సంగి రవి, గునిగంటి మహేందర్, సంపత్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, గజ్జి రమేష్, అమ్ము తిరుపతి బోణగిరి తిరుపతి, వంగ కుమారస్వామి, ప్రభాకర్, కుర్రే మల్లయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### చిన్నబోయినపల్లిలో బైక్‌ను ఢీకొట్టిన కారు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి 163 జాతీయ రహదారిపై కారు, బైక్ ఢీకొన్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హన్మకొండకు చెందిన ఏపి28డిజే 5 409 అనే కారులో మంగపేట మండలం మల్లూరులోని లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో వస్తు చిన్నబోయినపల్లి బస్టాండ్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న ద్విచక్ర వాహనదారుడిని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న కుమార్ కాలు విరిగి ఎముక బయటకు వచ్చి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే అక్కడ ఉన్న ప్రయాణికులు 108కు సమాచారం అందించారు. 108 ద్వారా ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలం అల్లవారిఘనపురం గ్రామానికి చెందిన కాపుల సమ్మయ్య నాగలక్ష్మి కూతురు శ్రీజ ఫలపుష్పాలంకరణ వేడుకలకు కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, సర్పంచ్‌లు చింత రమేష్, పలక చిన్నన్న, మాజీ వార్డు సభ్యులు కొండగొర్ల నర్సింహులు, పడిదాల సారయ్య, దుర్గం అర్జున్, జోడే నర్సయ్య, వాసం రాంబాబు, సొలం సురేష్, ఆలం నాగరాజు, కార్యకర్తలు, తదితరలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ఖానాపూర్:** మండలంలోని పెద్దరెడ్డి రంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట శ్రీను రజిత దంపతుల కుమార్తె ఆరాధ్య రంజిత్‌ల వివాహ వేడుకలకు నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరమణ, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ సర్పంచ్‌లు బుస్స రమా అశోక్, ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ మహాసభలను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/గూడూరు:** ఈ నెల తొమ్మిదిన హైదరాబాదులో జరిటే పద్మశాలి సంఘం 17 వ మహాసభలను విజయ వంతం చేయాలని పద్మశాలి సంఘం జీల్లా అధ్యక్షుడు చిలుకనూరి వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి పద్మాశాలి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. చిలుకనూరి వెంకటేశర్లు మాట్టాడుతూ పెద్ద ఎత్తున పద్మాశాలిలు ఈ సభకు హాజరు కావాలని కోరారు. పద్మాశాలి నాయకులు కైరం కోండ వీరన్న మామిడాల శ్రీనువాస్ చిలుక కష్ణ మూర్తి మండల నాయకులు నామని సదానందం శ్యామల చంద్ర మౌళి పాపని రమేష్ తదితరులు పాల్గోన్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి-సిపిఎం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పంటలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా ఎన్యుమరేషన్ చేయించి ఎకరానికి రూ.50వేల చొప్పున రైతాంగానికి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు పొత్కనూరి కనకాచారి, కుదుదుల సిద్దయ్య, జేరిపోతుల జగన్, కడకంచి బాలరాజు, గంధమల్ల కిష్టయ్య, కొలుగూరి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య జన్మదిన సందర్భంగా గాందీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లను పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లడుతూ ఎమ్మెల్యేగా స్టేషన్‌ఘనపూర్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన డాక్టర్ రాజయ్య మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకుని రాబోయే రోజులలో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, జైపాల్ రెడ్డి, శంకర్, కరుణాకర్, రవి, రమేష్, నరేష్, ధనుంజయ్, యాకయ్య, చందర్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో రాజయ్య జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** స్టేన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వై కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల కో ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి రాజయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరక్టర్ కొడిదేటి శంకర్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, నూనె ముంతల యాకస్వామి, బండి కుమార్, గాదె కుమార్, రాచర్ల అనిల్, పెద్దగోని రాజుగౌడ్, ముక్క పరుశరాములు, గుండె జోసెఫ్, మహ్మద్ రంజాన్, తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు ఎండిపోతున్న పంట పొలాలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండుతున్న ఎండలకు ఎండిపోతున్న పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంట పొలాలను మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతు పంట పొలాలను రాపర్తి సోమయ్య పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండిపోతున్న పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే కాలువల ద్వారా నీరందించి ఆదుకోవాలన్నారు. లేదంటే ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, ఎండీ షబానా, వేల్పుల చిన్న రాములు, పెద్ద రాములు, వేల్పుల రవి, గంగరాజు, నాగరాజు, వడ్లకొండ సుధాకర్, రాజు, చంద్రు, నరసయ్య, శంషొద్దీన్, గుండెబోయిన రాజు, నక్క అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది నష్టపోయారని గుర్తించి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సోమయ్య ఎండిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట సీపీఎం నాయకులు సింగారపు రమేష్, ఇర్రి అహల్య, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మాసంపల్లి నాగయ్య, మదార్, కనకాచారి, తదితరలు పాల్గొన్నారు.

## నూతన వధూవరలను ఆశీర్వదించిన రామస్వామి,మనోహర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ జిల్లా కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ కూతురు డాక్టర్ గాయత్రి వివాహ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వివాహ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేష్ సోదరుడు,సీనియర్ జర్నలిస్టు బొజ్జం మనోహర్ తదితరులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది.

## రైతుల ఆత్మహత్య లకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

### బిఆర్ఎస్ నాయకుల దర్న రాస్తా రొక్కో



**ప్రజాపక్షం/రేగొండ :** ఇటీవల ఆత్మహత్య లకు పాల్పడుతున్న రైతలకు కాంగ్రెస్ ప్రభుత్వం మే పూర్తి బాధ్యత వహించి వారి కుటుంబాలను ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, పట్టణ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గార్ల ఆదేశాల మేరకు భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి పై దర్న రాస్తా రొక్కో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణిని పంపిస్తుందని అవలంబిస్తుందని రైతులకు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీల విషయంలో పూర్తిగా విఫలమైందని, అదేవిధంగా యాసంగి పంటలకు మీరు అందిస్తామని పెగ్గలు కొట్టిన ప్రభుత్వం ఆయకట్టుకు నీరు అందే లేక విఫలమైందని దీంతో రైతులు తెచ్చిన అప్పుడు భారమై చనిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతే రాజును చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాని లోకాలకు పంపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిబిఎం 38 కెనాల్ ద్వారా నీరు అందించడం లేదని ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని, ఈ మధ్యలో గోరి కొత్తపల్లి మండలానికి చెందిన బండారి రవి అనే రైతు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసుకు చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే, అధికారులు స్పందించి ఎండిపోతున్న పంటలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నాలో రాస్తారోకాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హింగే మహేందర్ జీ.సామల పాపిరెడ్డి, కోలేపాక బిక్షపతి, గంపల లింగన్న,దగ్గు వెంకటేశ్వర్ రావు, కోటి, రవీందర్, బండి రమేష్ గౌడ్, దాట్ల రాజేందర్, బిక్య నాయక్, గజ్జెల రామకృష్ణ, రొంటాల ప్రశాంత్, బొల్లారపు రాజు, గంగుల సుదర్శన్ రెడ్డి, మేకల మల్లారెడ్డి, తదితరులు వున్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గుడికుంట తండా మాజీ సర్పంచ్ బానోతు క్రాంతి యాకూబ్ నాయక్ మామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాలు నాయక్ ఇటీవల మృతిచెందడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గాంధీ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్, కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కారుపోతుల వేణు, ప్రభాకర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ని సీజ్ చేసిన పోలీసులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కొత్తగూడెం వాగు నుండి ఖిలాషాపురం గ్రామానికి చెందిన నాసగోని సుమన్ తన స్వరాజ్ ట్రాక్టర్‌లో ఆదివారం ఉదయం ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండాఅక్రమంగా ఇసుకను రవాణా చేయుచుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ఇసుకలోడుతో ఉన్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌తో సహా, యజమాని సుమన్, డ్రైవర్ సత్తయ్య, కొయ్యడ నవీన్, దండ్ల నరసయ్య, నూనె యాదగిరి, నూనె వీరయ్యలపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల అర్హులయిన వారికి న్యాయం చేయండి



**ప్రజాపక్షం, కమలాపూర్:** అర్హులైన నిరుపేద ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఆ పథకంలో భాగంగా నిర్మాణం కోసం నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే అధికారుల పాలనలో మండలంలోని కానిపర్తి గ్రామంలో రాజకీయ నాయకుల అండదండలతో బడా బాబులకు ఇందిరమ్మ ఇండ్లను అధికారులు గుర్తించారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ లిస్టులో అవకతవకలు జరిగినందున కానిపర్తి గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న మండల అభివృద్ధి అధికారి గుండె బాబు మళ్ళీ పరిశీలించి నిజమైన అర్హులను గుర్తించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎంతో మందికి రెక్కాడతే గాని డొక్కాడని కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన నిరుపేదను గుర్తించి పేద ప్రజలకు న్యాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భక్తులతో కిటకిటలాడుతున్న ఏడుపాయల క్షేత్రం





**ప్రజాపక్షం/పాపన్నపేట:** భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లు తున్న ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మంజీరా నదిలోని పాయల్లో చెక్ డ్యాం వద్ద పుణ్యస్నానాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు, సమర్పించి మొక్కుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏడుపాయల ఈవో చంద్రశేఖర్, రవి కుమార్, సూర్య శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్, తదితరులు ఏర్పాటు చేశారు. వేద పండితులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్, తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

# మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**ప్రజపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో రద్దీ నెలకొంది వేలాదిమంది భక్తులు దూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు ఓడి బియ్యం నూతన వస్త్రలు సమర్పించారు. ఆలయ పూజారి శివప్ప, రాజేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో రంగారావు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా తాగునీటితోపాటు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేయించారు. ప్రత్యేక కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, అమర్ సింగ్, చల్లా మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు తాళ్ల శ్రీకాంత్ రెడ్డి, తాళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల మాణిక్య రెడ్డి, ప్రభాకర్ చారి, తీగల శంకర్, కిరణ్ గుప్తా, చల్ల కుమార్, సతీష్ గౌడ్, మధుసుధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆలయ సిబ్బంది అశోక్, రాజు, పాల్గొన్నారు.

# కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు సముచిత గౌరవం, గుర్తింపు



**ప్రజాపక్షం/గజ్వేల్:** పార్టీకి కష్ట కాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని, అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీలో రిజర్వేషన్ ప్రాతిపదికన అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గౌరారంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. పేద ఎస్సి మహిళ ఇల్లు మంజూరీకి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ ఇక్కడి సమస్యలను పట్టించుకోవడం లేదని నిలదీశారు. అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింప చేస్తామని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పార్టీకి విధేయులై పనిచేయాలని, అయితే క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఆధారాలతో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగమవుతుండగా, తాను నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు అన్నారు. అయితే కార్యకర్తలకు, ప్రజలకు ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తేవచ్చని, రాష్ట్రంలోనే ప్రాధాన్యత కలిగిన గజ్వేల్ నియోజకవర్గంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, నాయకులు గుండు నర్సింలు గౌడ్, భాను ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బోర్క నర్సింలు, పాశం వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండల పరిధిలోని నస్కల్ గ్రామం లో గత 15 రోజులకు యమ్మ రాజ్యం అనారోగ్యంతో మరణించడం జరిగింది. అట్టి విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, మలవత్ బాబు, సిద్దయ్య, రాజు, రవి, స్వామి, నాగరాజు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా అంగన్‌వాడి బిల్డింగ్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి బిల్డింగ్ లో విధులు ఎలా నిర్వహిస్తామని అంగన్వాడి సెంటర్ నిర్వాహకురాలు మీడియా ముందు వాపోయారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని అంగన్వాడి సెంటర్ 2 కోసం నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనంలో నీటి వసతి లేకపోవడం, మరుగుదొడ్డిని పనులు అసంపూర్తిగా వదిలేశారు. భవన పునాది, గోడల మధ్యలో భారీగా పగుళ్లు ఏర్పడ్డాయి అన్నారు. అంగన్వాడి సెంటర్ కు ఆయమ్మ లేకపోవడం నూతన భవనంలో విధులు నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. సంబంధిత అధికారులు అసంపూర్తిగా ఉన్న భవన పనులు పూర్తి చేయించి నీటి వసతి కల్పించాలన్నారు.

# భారత సామాజిక నిర్మాణంలోనే అసమానతలు

## పెట్టుబడిదారీ విధానంతో సామాజిక సంబంధాల ధ్వంసం

## గురువుల నిరంతర పోరాటమే సామాజిక మార్పుకు నాంది




**ప్రజాపక్షం/గజ్వేల్:** భారత సామాజిక నిర్మాణం లోనే అసమానతలు ఉన్నట్లు టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి పేర్కొన్నారు. ఆదివారం టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సు, రిమ్మనగూడ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజులు ఉద్యో గపదవి విరమణ సభకు ముఖ్య అతిథిలుగా వారు హాజరై మాట్లాడారు. సమావేశానికి జోన్ కన్వీనర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ప్రొఫసర్ కాశీం సంక్షోభ కాలంలో మేధావుల పాత్ర అంశంపై ప్రొఫసర్ కాశీం ప్రసంగించారు. దేశంలో ప్రభుత్వాలు పాసింజం మాటున పనిచేస్తూండగా, నియంతృ త్వధోరణలను ఎదిరించాల్సిన అవసరం మేధావులపై ఉందని అన్నారు. సంక్షోభ కాలంలో ఏటికి ఎదురీదైనా... మేధావులు ఎన్ని అణచివేతలు ఎదురైనా... సమాజ శ్రేయస్సుకు పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత దేశం అన్ని మతాలు, కులాల సమైక్యతతో కలగలిసిన ప్రజల నివాసమని, భారత దేశ ఉపాధ్యాయులు, మేధావులు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో టిపిటిఎఫ్ పాత్ర గణనీయమైనదని, ఇక్కడి కార్యకర్తలు రాష్ట్రంలోని టిపిటిఎఫ్ కు ఆదర్శమని చెప్పారు. గురువులుగా పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు ప్రకాష్ రావు, ఏపీటీఎఫ్ పూర్వాధ్యక్షులు నరసింహారెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రం, వై.అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి, నరేందర్, జోన్ పరిధిలోని అధ్యక్షులు, నాయకులు నాగరాజు, పర్వతం నరసయ్య, గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్, రాజనర్సింహ, వెంకట్, ఎల్లయ్య, దమ్మని మల్లయ్య, శంకర్, పరమేశ్వర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుస్తె మట్టెల బహుకరణ

**ప్రజాపక్షం/కొల్చారం:** పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహకారం చేస్తున్న మనసున్న మారాజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి అని భాజపా మెదక్ జిల్లా కొల్చారం మండల శాఖ అధ్యక్షుడు పంతులు హరీష్ పేర్కొన్నారు. ఆదివారం కొల్చారం మండల పరిధిలోని సీతారాం తండా గ్రామంలో సరితా బాయ్ రవికుమార్ లకుమార్తె లావణ్య వివాహానికి తనవంతుగా పుస్తె మెట్టలను బహుకరించారు. అలాగే చిన్న ఘనపూర్ గ్రామంలోని ఎరుకల మరియమ్మ రత్నయ్యల కూతురు వివాహానికి పుస్తె మట్టలను బహుకరించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, గొప్ప మనసున్న వ్యక్తి రామ్ రెడ్డి రఘువీరారెడ్డి అని నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో పేదింటి ఆడబిడ్డల వివాహానికి పుస్తె మట్టెలు బహుకరిస్తున్న మహా నాయకుడు రఘువీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, బాబా గౌడ్, పులబోయిన పెంటయ్య, మల్లేష్ యాదవ్, బిజెపి మండల గిరిజన మోర్చా అధ్యక్షుడు కేతావత్ ఫుల్ సింగ్, సీనియర్ నాయకులు సంతోష్, లాలా సింగ్, రమేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# అనంతసాగర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** అనంతసాగర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళన కార్యక్రమం నిర్వహించారు. ఒకే పాఠశాలలో చదువుకొని నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో పనిచేసుకుంటున్న పూర్వ విద్యార్థులు 15 ఏళ్ల తర్వాత తమ పాఠశాలలో కలుసుకొని ఒకరినొక్కరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 –2010 వ సంవత్సర పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఆడిపాడారు. తమకు చదువు ,ఆటలు, నేర్పిన గురువులను పూల మాలలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాద్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

## బిగ్ టీవీ -మెడి స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో బిగ్ టీవీమెడీ స్టార్ హస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ప్రజల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు ను ప్రతి ఒక్కరు విరివిగా వినియగించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన బిగ్‌టీవీ. మెడిస్టార్ హాస్పీటల్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడిస్టార్ హాస్పిటల్ ఎండి డాక్టర్ కిరణ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లత డాక్టర్లు రాష్మిక ,శివమోహన్ రెడ్డి, సంతోష్, ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు పొట్టి నారాయణరెడ్డి, వి.నారాయణ రెడ్డి, చాకలి వెంకటేష్, వల్లేపు వెంకటేష్, సుంకరి , బుజ్జి గౌరి శంకర్ ,అనిల్ ,శ్రీను మెడికల్ క్యాంపు నిర్వాహకులు ,డాక్టర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రమేష్ ఆధ్వర్యంలో పెద్దాపూర్, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల బూత్ స్థాయి నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉన్న దళితుల సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ అమలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. బీసీల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని బీసీల రిజర్వేషన్లు పెంచి వాటి అమలుకు కార్యచరణ చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. సబ్బండ వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు కక్కెర్ల రాజు,ముద్దం సాంబయ్య, కంచె రవి కుమార్ ,ఎండి గఫూర్, మార్క రజనికర్, ఏరుకొండ రవీందర్ గౌడ్,అర్షం వరుణ్ గాంధీ, పర్వతగిరి రాజు, అంబటి రాజస్వామి, పరికిరాల వాసు,రేవూరి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరుల ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చిట్టమల్ల రవి కుమారుడి వివాహ వేడుకల్లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, ఉమ్మడి కొండాపురం ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, సీతారాంపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వైనాల వెంకటేష్, ఉమ్మడి కొండాపూర్ మాజీ సర్పంచ్ గంధం ఓధాకర్, సీనియర్ నాయకులు మద్దెల అశోక్, యూత్ అధ్యక్షులు మీసుగు అశోక్, నాయకులు ఈర్ల సారయ్య,మద్దెల అశోక్, ఆర్ఎంపిల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ నగర పాలక సంస్థ 9 వ డివిజన్ బిజెపి నాయకుడు, కంటెస్టెడ్ కార్పోరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహపూర్వక క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లు నిర్వహించారు. నాలుగు జట్ల కోతిరాంపూర్ యూత్ తో క్రికెట్ టోర్నమెంట్ లో భిక్షు టీం విజేతగా నిలువగా, రాఖీ 11 టీం రన్నర్ ప్ గా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ పసుపులేటి శివానందం తదితరులున్నారు.

## అల్మాస్‌పూర్‌లో నూతన రథం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని అల్మాస్పూర్ గ్రామంలో శ్రీసీతారాముల నూతన రథా న్ని ప్రారంభించారు.ఆదివారం సీతారామాంజనేయ ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉదయం హోమం, అభిషేకం నిర్వహించారు.స్వామివారి రథాన్ని పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. మహిళలు,భక్తుల కొబ్బరికాయలు కొట్టి మంగళహారతులు ఇచ్చారు.భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగి భజనలు చేశారు. ఆలయ కమిటి చైర్మెన్, భక్తబృందం,మహిళలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి వివాహానికి సాయం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామానికి చెందిన బుర్ర వెంకన్న వజ్రవ్వ దంపతుల పెద్ద కూతురు వివాహం ఈనెల 6న నిశ్చయం కాగా వీరి ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని కూతురు వివాహానికి గ్రామస్తులు ఆర్థిక సాయం చేశారు. ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్,గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ బీమా సం తోష్ 5 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేయగా దుర్గం మల్లేశం 10 వేలు,దుర్గం చంద్రయ్య గౌడ్ రెండు వేలు, కల్లెం రాజన్న 2016 రూపాయలు, మిట్టపల్లి రమేష్ ఒక వెయ్యి ,గొట్టిపలుకుల తిరుపతి ఒక వెయ్యి,కుడుకల గంగరాజు ఒక వెయ్యి , బండారి సత్తన్న ఒక వెయ్యి ,బండారి మహేష్ ఒక వెయ్యి ,దాసరి గంగ రాజం 25 కిలోల బియ్యం యువతి కుటుంబీకులకు అందజేశారు .ఆర్థిక సాయం అందజేసిన వారికి వెంకన్న వజ్రవ్వలు కృతజ్ఞతలు తెలిపారు.

## జక్కిడి శివచరణ్‌రెడ్డికి అభినందనలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగారం మహేష్, అసెంబ్లీ కార్యదర్శి గొడుగు మానస, మండల ఉపాధ్యక్షుడు గైక్కొట్టి రాజు, మండల కార్యదర్శి గుండారపు సాయికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్, మండల మైనార్టీ అధ్యక్షుడు అస్గర్‌పాషా, యూత్ నాయకులు బోయిన విష్ణు, బూరుగుల రాజు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులకు మంత్రి శ్రీధర్‌బాబు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం నాగపెల్లి గ్రామానికి చెందిన పొన్నం మంజుల శ్రీనివాస్ కూతురు శ్రీవాణి అజిత్ వివాహము ఆదివారం కల్వచర్ల లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరగగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కోలేటి మారుతి, ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ముస్కుల శ్రీనివాస్, తోట చంద్రయ్య, దేవుని రజిత శ్రీనివాస్,తీగల సమ్మయ్య, కండె పోషం, బర్ల శ్రీనివాస్ కాటం సత్యం, తులసి రామ్ గౌడ్, ఉడుత శంకర్, బంకు మల్లేష్, తదితరులు ఉన్నారు.

## ప్యాకేజీ కోసం ఎల్లంపల్లి నిర్వాసితుల నిరీక్షణ



**ప్రజాపక్షం/అంతర్గాం :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామాల భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను కోరినట్లు పొట్యాల తాజా మాజీ సర్పంచి ఎదులాపురం నీరజ వెంకటేష్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. 14 ఏళ్ల నుంచి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పరిహారం కోసం పొట్యాల భూనిర్వాసిత కుటుంబాలు ఎదురుచూస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పరిహారం ఇచ్చారన్నారు. అయితే గత పదేళ్ల భారాస పాలనలో మాత్రం ఆర్అండ్ఆర్ ప్యాకేజీని ఇవ్వలేదని, దీంతో నిర్వాసిత కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ శిష్యుడుగా మీరు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో భూనిర్వాసిత కుటుంబాలు ఆనందపడ్డాయన్నారు. నిరీక్షణ ఫలించి గెజిట్ ప్రకారం తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని ఎమ్మెల్యే ఇప్పిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వారికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దీ తిరుపతిగౌడ్, కాంగ్రెస్ నాయకులు బరుపటి శ్రీనివాస్, కొత్తపల్లి రాజు, శ్రీహరి, సతీష్, శ్రీనివాస్, సంతోష్, స్వామి, రమేష్, శ్రీనివాస్, రమేష్, ప్రదీప్ ఉన్నారు.

## జాన్‌వెస్లీని కలిసిన తిప్పారపు సురేష్

**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ రాష్ట్ర కెవిపిఎస్ అధ్యక్షుడు జాన్ వెస్లీ ఇటీవల సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా కరీంనగర్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




## పేదలకు అండగా జయశంకర్ ఫౌండేషన్

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**ప్రజాపక్షం/గణపురం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు గాజ్జల సాంబయ్య వయసు 55 గణపురంలో రోడ్డు వెంట వెళుతుంటే చూసి చలించి మానవత్వం తో వెంటనే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గారు గాజ్జల సాంబయ్య గారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారికి నిత్యవసర సరుకులు, బియ్యం(25) కిలోల బ్యాగ్ కొనిచ్చారు. అలాగే వారి పేదల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## గుడుంబా తయారు చేస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/రాయపర్తి :**ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కే.శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని బాలు నాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోని లంబా తండాలో నిషేధిత గుడుంబా తయారు చేస్తున్న భూక్యా వినోద ను అదుపులోకి తీసుకొని 5 లీటర్ల గుడుంబా, 5 కేజీల బెల్లం, 2 కేజీల పట్టిక ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఏలియా, కానిస్టేబుల్ లు సంపత్, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గొల్లపల్లి:**పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకుని ఇటీవలే మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005–2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ వి ద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆది నిర్వహించారు.20 సంవత్సరాల తర్వాత ఒకచోట కలిసి,చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తోటి పదవ తరగతి మిత్రుడు మారం రఘుపతి ఇటీవల మృతి చెందడంతో పదవ తరగతి మిత్రులు అం దరూ కలిసి వారి కుటుంబానికి ముప్పై ఒక వేల రూపాయలు అందించి అండగా నిలిచారు. ఆర్థిక సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.